ప్రెస్ రిలీజు -2 హైదరాబాదు, 17,జూలై 2018.

బల్కంపేట శ్రీ ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం మంగళవారం ఉదయం అత్యంత వైభవంగా మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా జరిగింది. రాష్ట్ర పశు సంవర్థక, మత్స్య, సినిమాటోగ్రఫి శాఖమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర దేవాదాయ, గృహనిర్మాణ శాఖమంత్రి ఏ.ఇంద్రకరణ్ రెడ్డి సతిసమేతంగా హాజరై అమ్మవారి కళ్యాణానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. ముఖ్యమంత్రి సతీమణి శోభ, మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ సతిమణి శైలిమాలు అమ్మవారికి పసుపు కుంకుమలను సమర్పించారు. జిహెచ్ఎంసి మేయర్ బొంతు రామ్మోహన్ సతీసమేతంగా అమ్మవారి కళ్యాణాన్ని తిలకించారు. ఆషాఢమాసంలో జరిగే అమ్మవారి కళ్యాణానికి ఎంతో విశిష్టత ఉన్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారి ఆశీస్సులను కోరినట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన బందోబస్తు, బారికేడింగ్‌తో మహిళా పోలీసు సిబ్బందిని మఫ్టీలో నియమించినట్లు చెప్పారు. భక్తులందరూ ప్రశాంతంగా అమ్మవారి కళ్యాణాన్ని తిలకించినట్లు తెలిపారు. ఈ నెల 18 సాయంత్రం నిర్వహించే అమ్మవారి ఊరేగింపుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

---

సహాయ సంచాలకులు, స.పౌ.సం .శాఖ, హైదరాబాద్ కార్యాలయము వారిచే జారీ చేయనైనది.